సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
బుధవారం, మే 08, 2024
డిజిటల్



# వాన బీభత్సం

2 లో..

అకాల వర్షం బీభత్సం సృష్టించింది. తీవ్రంగా ప్రాణ, ఆస్తి నష్టాన్ని కూడా కలిగించింది. వర్షం ధాటికి నలుగురు ప్రాణాలు కోల్పోగా.. పెద్ద ఎత్తున ఆస్తి నష్టం వాటిల్లింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో అమ్మకానికి తెచ్చిన ధాన్యం వరదలో కొట్టుకు పోయింది. కొనుగోలుకు తెచ్చిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు టార్పాలిన్లు, కవర్లు, పరదాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు తమ కళ్ల ముందే వడ్లను కాపాడు కోలేక నిస్సహాయకులుగా చూస్తూ ఉండి పోయారు. మంగళవారం తెలంగాణ వ్యాప్తంగా అటు జిల్లాల్లో ఇటు హైదరాబాద్ నగరంలో వర్షం ఈదులుగాలులు, వడగళ్లతో విరుచుకుపడింది. అకస్మాత్తుగా ఒక్కసారిగా వర్షం పడడంతో ఒక్కసారిగా నగరంలో రోడ్లు, కాలనీలు కాలువలుగా మారాయి. సికింద్రాబాద్‌లో 8.4 సెం.మీ.గా నమోదైతే శేర్‌లింగంపల్లిలో ఏకంగా 10 సెంటీమీటర్ల వర్షాపాతం కేవలం గంట సేపట్లోనే నమోదైందంటే.. వాన కురిసిన తీరు ఎంత భీబత్సంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు రైతులు పరిస్థితి మరింత ఆందోళన కరంగా మారింది. ధాన్యం కొనుగోళ్లు ఇంకా పూర్తి కాకపోవడంతో వారు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే రాశులుగా ఉంచి వర్షం నుంచి కాపాడుకునేందుకు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొన్నారు. పలు జిల్లాల్లో పంటను కాపాడుకునేందుకు టార్పాలిన్, పరదాలు లేకపోవడంతో రైతులు పంటను కాపాడుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు.

- తెలంగాణ ప్రభ, హైదరాబాద్

- అకాల వర్షం.. అపార నష్టం
- మెదక్‌లో గోడ కూలి ఇద్దరు మృతి
- యాకత్‌పురా, వర్ధన్నపేటలో ఒక్కొక్కరు మృతి
- పెద్దపల్లిలో 300 క్వింటాళ్లు వరద పాలు
- యాదాద్రిలో 10 బైకులు, రేకుల షెడ్లు ధ్వంసం
- శేరిలింగంపల్లిలో 10, సికింద్రాబాద్‌లో 8.4 సెం.మీ.ల వర్షాపాతం నమోదు
- నగరంలో తీవ్ర ట్రాఫిక్ జామ్
- కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం
- ఆందోళనలో రైతాంగం
- కంట్రోల్‌రూమ్స్‌ఏర్పాటు జీహెచ్‌ఎంసీ
- తడిసిన ధాన్యం కొంటాం : సివిల్ సప్లై కమిషనర్


## రిపోర్టర్లు కావలెను

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజక వర్గాల వారీగా ఆర్సీలు కావలెను

మెదక్ ఉమ్మడి జిల్లా..
ఆందోల్, గజ్వేల్, జహీరాబాద్, దుబ్బాక, నర్సాపూర్, నారాయణ్‌ఖేడ్, పటాన్‌చెరు, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గాలకు ఆర్సీలు కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342


# వర్షపు నీరే.. జీవనాధారం

3 లో..

- దానిని కాపాడుకోవడం మన బాధ్యత
- పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్



## కాంగ్రెస్‌లో పలువురి చేరిక

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** ఎల్లారెడ్డిపేట మండలం గుండారం గ్రామానికి చెందిన వివిధ పార్టీ లకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ రాజు నాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రాజేందర్, భాస్కర్ జాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చేరారు. వారందరికీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి లు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో షేక్ గౌస్ బాయి, చెన్నిబాబు, రఫీక్ , మల్లేశం, బండారి బాల్ రెడ్డి, మహబూబ్, మునీసింగ్‌నాయక్, తిరుపతినాయక్, ప్రశాంత్‌నాయక్, ప్రవీణ్ పాల్గొన్నారు.



## ఉర్సు ఉత్సవాలకు ఆహ్వానం

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామంలో ఈ నెల 15వ తేదీన దుర్వేషావలి దర్గా ఉత్సవాలకు ప్రభుత్వ ముఖ్య సలహాదారులు షబ్బీర్ అలీని నిర్వాహకులు షేక్ అజీజ్ ఆధ్వర్యంలో ఉత్సవకమిటీ ఆహ్వానించింది. ఈ మేరకు మంగళవారం కామారెడ్డిలో షబ్బీర్ అలీని ఉత్సవ కమిటి కలిసి ఆహ్వాన పత్రిక అందజేసింది. కార్యక్రమంలో షేక్ షాదుల్లా, షేక్ సాహెబ్, సయ్యద్ లాల్ మహమ్మద్, మహమ్మద్ ఫజల్ పాల్గొన్నారు.



## రేపు జనజాతర సభ

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 9న నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగసభ నిర్వహించనున్నట్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. జన జాతర సభకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పాల్గొన్నారు.

# వాన బీభత్సం





**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** అకాల వర్షం బీభత్సం సృష్టించింది. తీవ్రంగా ప్రాణ, ఆస్తి నష్టాన్ని కూడా కలిగించింది. వర్షం ధాటికి నలుగురు ప్రాణాలు కోల్పోగా.. పెద్ద ఎత్తున ఆస్తి నష్టం వాటిల్లింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో అమ్మకానికి తెచ్చిన ధాన్యం వరదలో కొట్టుకుపోయింది. కొనుగోలుకు తెచ్చిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు టార్పాలిన్లు, కవర్లు, పరదాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు తమ కళ్ల ముందే వడ్లను కాపాడుకోలేక నిస్సహాయకులుగా చూస్తూ ఉండిపోయారు. మంగళవారం తెలంగాణ వ్యాప్తంగా అటు జిల్లాల్లో ఇటు హైదరాబాద్‌నగరంలో వర్షం ఈదులుగాలులు, వడగళ్లతో విరుచుకుపడింది. అకస్మాత్తుగా ఒక్కసారిగా వర్షం పడడంతో ఒక్కసారిగా నగరంలో రోడ్లు, కాలనీలు కాలువలుగా మారాయి. సికింద్రాబాద్‌లో 8.4 సెం.మీ.గా నమోదైతే శేర్‌లింగంపల్లిలో ఏకంగా 10 సెంటీమీటర్ల వర్షాపాతం కేవలం గంట సేపట్లోనే నమోదైందంటే.. వాన కురిసిన తీరు ఎంత భీబత్సంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు రైతులు పరిస్థితి మరింత ఆందోళన కరంగా మారింది. ధాన్యం కొనుగోళ్లు ఇంకా పూర్తి కాకపోవడంతో వారు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే రాశులుగా ఉంచి వర్షం నుంచి కాపాడుకునేందుకు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొన్నారు. పలు జిల్లాల్లో పంటను కాపాడుకునేందుకు టార్పాలిన్, పరదాలు లేకపోవడంతో రైతులు పంటను కాపాడుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు.

**ప్రాణాలు మింగిన వాన..**

నగరంలో అకస్మాత్తుగా కురిసిన వర్షానికి ఓ నిండు ప్రాణం బలైంది. బహదూర్‌పురాలో విద్యుత్‌షాక్‌తో ఓ వ్యక్తి మరణించారు. చౌరస్తాలో విద్యుత్‌స్తంభాన్ని ముట్టుకున్న వ్యక్తి వర్షపు నీటికి విద్యుత్‌షాక్‌కు గురయి మృత్యువాత పడ్డాడు. వరంగల్‌జిల్లా వర్ధన్నపేటలో చెట్టు కూలి అబర్ల దయాకర్(22) అనే యువకుడు ప్రాణాలు వదిలాడు. వర్ధన్నపేట మండలం కట్ర్యాల వద్ద దయాకర్ వర్షం పడుతుందని చెట్టు వద్ద తన ద్విచక్రవాహనంతో ఆగాడు. ఈదులుగాలులు శరవేగంగా వీయడంతో చెట్టు కూలి దయాకర్‌పై పడడంతో ఆయన అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు.

**మెదక్‌లో గోడ కూలి..**

ఈదురుగాలులు, వడగళ్ల బీభత్సానికి ఇద్దరు బలయ్యారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రాయిలపూర్ శివారులోని కోళ్లఫారంలో ఈ ఘటన జరిగింది. వర్షానికి కోళ్లపారంలోని గోడ పూర్తిగా నానిపోయింది. మేస్త్రీ పనికి వెళ్లిన ఏపీకి చెందిన సుబ్రహ్మణ్యం (45), మదాస్ నాగు(35)లు గోడ కూలి మీద పడి అక్కడికక్కడే మరణించారు.

**యాదాద్రిలో 10 బైకులు ధ్వంసం..**

యాదగిరి గుట్టలోనూ అకాల వర్షం నష్టాన్ని మిగిల్చింది. కొండపై వేసిన చలువ పందిళ్లు ఎక్కడికక్కడ కూలిపోయాయి. రేకుల షెడ్లు కూడా నామరూపాలు లేకుండా కొట్టుకుపోయాయి. గాలుల ధాటికి పార్కింగ్‌షెడ్లు, పది బైకులు దూరంగా ఎక్కడెక్కడో విసిరేసినట్టు పడ్డాయి.

**నగరం.. ఆగమాగం..**

వర్షం నగరాన్ని వదిలిపెట్టలేదు. రెండు గంటల పాటు ఎడతెరిపి లేకుండా కురిసింది. అత్యధికంగా ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో 8.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. మూసాపేట్ లో 7, గాజుల రామారంలో 4, చందానగర్, ఆర్సీపురంలో 3.7, కుత్బుల్లాపూర్ లో 3.5, ఖైరతాబాద్ లో 3.1, మియాపూర్ లో 2.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రహదారులు జలమయం కాగా, డ్రైనేజీలు పొంగి ప్రవహించాయి. పలు చోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సికింద్రాబాద్, మారేడుపల్లి, చిలకలగూడ, బోయిన్‌పల్లి, ఆల్వాల్, ప్యారడైజ్, ప్యాట్నీ, ఎల్బీనగర్, కాప్రా, సుచిత్ర జీడిమెట్ల, మలక్‌పేట, ఎర్రగడ్డ, అమీర్‌పేట, యూసఫ్‌గూడ, ముషీరాబాద్, చిక్కడపల్లి తదితర ప్రాంతాల్లో రోడ్లపైకి వరదనీరు చేరింది. మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి, రాయదుర్గం, కొండాపూర్‌లో రోడ్లపై భారీగా వర్షం నీరు చేరడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. రాయదుర్గం బయోడైవర్సిటీ నుంచి ఐకీయా వరకు, ఖాజాగూడ చౌరస్తా నుంచి డీపీఎస్ వరకు వాహనాల రాకపోకలు స్తంభించాయి. ఐటీ కారిడార్‌లో వాహనాల కదలిక నెమ్మదించింది. పలు చోట్ల చెట్లు విరిగి పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం, ఈదురు గాలుల వల్ల పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

**తెలంగాణలోని పలు జిల్లాల్లో..**

తెలంగాణలోని పలు జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఉమ్మడి కరీంనగర్, కుమురం భీమ్ ఆసిఫాబాద్, ములుగు జిల్లాలో పలు చోట్ల ఈదురు గాలులు, ఉరుములతో కూడిన వర్షం పడింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మానుకొండూర్, హుజూరాబాద్, పెద్దపల్లి, మల్యాల, పెగడపల్లి, వేములవాడలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, మంగపేట, ములుగు జిల్లాలోని ఏటూరునాగారం, తాడ్వాయి మండలాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా సీఎం రేవంత్ రెడ్డి కరీంనగర్ టూర్ క్యాన్సిల్ అయ్యింది. వరంగల్‌లోనూ వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. నల్లటి మేఘాలు దట్టంగా కమ్మేశాయి. పెద్దపల్లి జిల్లా మంథనిలో బీజేపీ జనగర్జన సభలో గాలి దుమారానికి టెంట్లు కూలిపోయాయి. ఓ ఎస్ఐకి స్వల్ప గాయాలు అయ్యాయి. భయాందోళనతో ప్రజలు, బీజేపీ నేతలు సభా ప్రాంగణం నుంచి వెళ్లిపోయారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. సిరిసిల్లలో భారీగా ఈదురుగాలులు వీస్తుండగా.. జగిత్యాలలో ఉరుములతో కూడిన వర్షం కురుస్తోంది.

**పెద్దపల్లిలో 300 క్వింటాళ్లు వర్షార్పణం..**

అకస్మాత్తు వర్షానికి పెద్దపల్లిలో రైతన్నలు ఏకంగా 300 క్వింటాళ్లు నష్టపోయారు. వ్యవసాయ మార్కెట్ లో కొనుగోలు కోసం తెచ్చిన ధాన్యం వరదలో కొట్టుకుపోయింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట తమ కళ్లెదుటే కొట్టుకుపోవడంతో అన్నదాతలు కన్నీరుమున్నీరవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈదురు గాలులు, వడగళ్లతో కూడిన వర్షంతో రైతులు బెంబేలెత్తుతున్నారు. తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించారు. ఐకేపీ కేంద్రాల్లో రాశులుగా పోసి ఉంచారు. చాలా చోట్ల ఇంకా ధాన్యం కొనుగోళ్లు పూర్తవలేదు. ఇప్పుడు వర్షం పడుతుండటంతో.. చేతి కందిన పంట నీళ్ల పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రైతున్నలు. టార్పాలిన్లు, పరదాలు అందుబాటులో లేకపోవడంతో జిల్లాల్లోని పలు చోట్ల ధాన్యం తడిసిపోయింది.

**కంట్రోల్ రూమ్స్ఏర్పాటు..**

హైదరాబాద్‌లో భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ అధికారులు అలర్ట్ అయ్యారు. వర్షం పరిస్థితులపై జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రోస్ సమీక్షించారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సమస్యలు ఉన్నవారు 040-21111111, 9000113667 నెంబర్లకు కాల్ చేసి సమస్యలపై ఫిర్యాదు చేయొచ్చని పేర్కొన్నారు. మరోవైపు డీఆర్ఎస్ సిబ్బందిని కూడా అలర్ట్ చేశారు. రోడ్లపై నిలిచిపోయిన నీటిని, విరిగిపడ్డ చెట్ల కొమ్మలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులందరూ తమ తమ ప్రాంతాల్లోని పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని కమిషనర్ ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ కంట్రోల్ రూమ్‌కి భారీగా ఫిర్యాదులు అందాయి. నగర వ్యాప్తంగా 74 ప్రాంతాల్లో వర్షం నీరు రోడ్లపై నిలిచిపోయినట్లు అధికారులు గుర్తించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో పాటు పలు ప్రాంతాల్లో రోడ్లపై చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.

**తడిసిన ధాన్యం కొంటాం: సివిల్ సప్లై కమిషనర్**

తడిచిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ స్పష్టత ఇచ్చారు. చివరి గింజ వరకూ కనీస మద్దతు ధరకు ప్రభుత్వం కొంటుందని, తడిచిపోయిందనే ఆందోళన రైతులకు అవసరం లేదని భరోసా కల్పించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్లను, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్లను ఆదేశించారు.

## బీఆర్ఎస్ ప్రచారం

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట) :** మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌కు మద్దతుగా మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ ప్రచారం లో పాల్గొని మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బోయినపల్లి వినోద్ కుమార్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో గ్రామ, మాజీ సర్పంచ్ బిళ్లవేని పర్శరాములు, గ్రామశాఖ అధ్యక్షులు ఏనుగుల పర్శరాములు, కుస నరేష్, శ్రీకాంత్, పూదరి అంజయ్య, మామిడి పర్శరాం, గాదె కనకయ్య, కొమ్ము కనకయ్య, ఏనుగుల బుచ్చయ్య, అనిల్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.



# వర్షపు నీరే జీవనాధారం

- దానిని కాపాడుకోవడం మన బాధ్యత
- పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్‌ను అభినందించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే




**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** పర్యావరణ పరిరక్షణ కోసం అనునిత్యం తపిస్తూ ఇంకుడు గుంతలు తీయండి, వర్షపు నీటిని ఒడిసి పట్టండి అంటూ పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ నిర్వహిస్తున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు రాజుగారు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద తమ మద్దతును తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సూరారం కాలనీ లో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి వెళ్తున్న సమయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద తారసపడిన పర్యావరణ పరిరక్షణ వాహనాన్ని ఆపి పర్యావరణ పరిరక్షకుడు కోల రవీందర్ ముదిరాజుకు తమ మద్దతుని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమృద్ధిగా నీరు, పచ్చదనం, సకాలంలో వర్షాలతో పర్యావరణం బాగుంటేనే మానవ మనుగడ సాధ్యమన్నారు. కావున పర్యావరణ ప్రేమికులే కాకుండా ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని ఇందుకు అనుగుణంగానే గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పర్యావరణ పరిరక్షణకై ప్రత్యేక నిధులు కేటాయించి పచ్చదనాన్ని పెంచామన్నారు. ప్రజలు కూడా తమ ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని వర్షపు నీటిని ఒడిసి పట్టినట్లయితే భూగర్భ జలాలు అడుగంటవన్నారు. అనంతరం కోల రవీందర్ ముదిరాజును వారు శాలువాతో సత్కరించారు.






## బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండలం లోని హెగ్డోలి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని గ్రామ ప్రజలకు ఓటర్లకు కోరారు. రాంబాబు మాట్లాడుతూ... జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ పార్టీ చేపట్టబోయే పథకాలపై ఓటర్లకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రచారం..

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని కోరుతూ మాజీ ఉప సర్పంచ్చ కాంగ్రెస్ నాయకురాలు ఒగ్గు రజితయాదవ్ కిష్టంపల్లి, కిషన్ దాస్ పేట, గాంధీఏరియాలో చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి ఓట్లు అభ్యర్థించారు. ప్రచారంలో మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి, గన్న మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులు చెన్నిబాబు, మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజుయాదవ్, మిర్యాల్ కార్‌చందు, గంట ఆంజాగౌడ్, పందిర్ల శ్రీనివాస్‌గౌడ్, గంట వెంకటేష్‌గౌడ్, మహిళలు పాల్గొన్నారు.




## ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తాం

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్‌రావును గెలిపించాలని కోరుతూ ఉపాధిహామీ కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, భూమిరెడ్డి, పరశురాములు, పొన్నాల తిరుపతిరెడ్డి, పొన్నాల అంజిరెడ్డి, మల్లారెడ్డి, వడ్నాల బాలయ్య, కంకణాల శ్రీనివాస్, గోట్టెపల్లి రాజయ్య , పండాల నరేష్‌రెడ్డి, మల్లేశం, మామిళ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండలంలోని కొత్తపల్లి దేవునిగుట్ట తండా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పోలింగ్ బూత్ కేంద్రాల ఇంచార్జిలు చాంగం కృష్ణరెడ్డి బోడే కొండారెడ్డి సమక్షంలో బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆయన ఆహ్వానించారు. ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ఆకర్షితులై కొత్తపల్లి యువకులు దేవుని గుట్ట కార్యకర్తలు పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ప్రతీ కార్యకర్తకు పలు కార్పొరేషన్ల ద్వారా సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానాని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి కారు గుర్తుకు ఓటు వేసి మోసపోవద్దని యువకులకు ఆయన సూచించారు. జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ ను దేవుని గుట్ట తండా కొత్తపల్లి గ్రామాల నుండి అధిక మెజార్టీని ఇవ్వాలన్నారు. చేతు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపియాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుప్పల దత్తాత్రి దేవుని గుట్ట అధ్యక్షుడు కోర్ర జైపాల్, మెగావత్ కిషన్, మాజీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పుప్పల గంగారాం, తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధిహామీ కూలీల వద్ద

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** మండలంలోని గొల్లపల్లి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉపాధి హామీ కూలీలతో సమావేశమయ్యారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, ఎంపీపీ పిల్లి రేణుక, జెడ్పిటిసి లక్ష్మణరావు, అందే సుభాష్, రాగం ఎల్లయ్య, మహమ్మద్, శ్రీనివాస్‌రెడ్డి, దేవయ్య, బుడ్డ మల్లయ్య, నారాయణ, తదితరులు ఉన్నారు.

**8 బూత్‌లో..**

అలాగే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని 8 బూత్ లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాజేందర్రావుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ఓటు అభ్యర్థించారు.



## బీజేపీ మండల కార్యదర్శిగా కిష్టయ్య

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** మండలానికి నారాయణపురం గ్రామానికి చెందినటువంటి శెట్టిపల్లి కిష్టయ్యని బీజేపీ ఎల్లారెడ్డిపేట మండల కార్యదర్శిగా నియమించారు. ఈ నేపథ్యంలో కిష్టయ్యకి మంగళవారం నియమాక పత్రాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి అందజేశారు.

## 'బీఆర్ఎస్, బీజేపీ గోవిందా' పాట ఆవిష్కరణ

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు, ప్రజలను ప్రకృతి వనరులను దోచుకున్న తీరును కళ్ళకు కట్టినట్టుగా ఈ పాట రూపంలో తీసుకురావడం జరిగింది, తెలంగాణలో కవులు కళాకారులు ఉద్యమాన్ని ముందుండి నడిపారని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కొలాన్ హనుమంత రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ప్రజా కళాకారుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దరువు అంజన్న రచించి గానం చేసిన గోవిందా గోవిందా బిఆర్ఎస్, బిజెపి గోవిందా అనే పాట ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో మేడ్చల్ మల్కాజ్గిరి నుండి కాంగ్రెస్ పార్టీ తప్పక విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌస్ పాషా పాల్గొన్నారు.



# రాజ్యాంగం రద్దు అవుతుందా?


రిజర్వేషన్ అనే భావన విలియం హంటర్, జ్యోతిరావు పూలే ఆలోచన నుండి వచ్చింది. కుల ఆధారిత రిజర్వేషన్లకు మొదటి ఆలోచన బీజం 1882లో పడింది. 1933లో బ్రిటిష్ ప్రధానమంత్రి రామ్ సే మెక్ డోనాల్డ్ బ్రిటిష్ ఇండియా ప్రభుత్వంలో రిజర్వేషన్లు ప్రవేశపెట్టాడు. ఈ రిజర్వేషన్స్ ని రామ్ సే మెక్ డోనాల్డ్ అవార్డు అంటారు.

ఈ అవార్డు ప్రకారం భారతీయ క్రైస్తవులు, ఆంగ్లో ఇండియన్లు, ముస్లింలు,సిక్కులు, యూరోపియన్లు మరియు దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలని ఉద్దేశించారు.కానీ ఇది భారతదేశ విచ్ఛిన్నతకు, వినాశనానికి కారణం అవుతుందని అప్పటి కాంగ్రెస్ భావించి దీని రద్దుకు పెద్ద ఎత్తున పోరాటం చేసి విజయం సాధించింది.

గాంధీ అంబేద్కర్ ల సుదీర్ఘ చర్చల ద్వారా, పూనా ఒప్పందం జరిగింది. దీని ప్రకారం హిందువులలో ఉన్న అణగారిన వర్గాలకు మాత్రమే రిజర్వేషన్లు ఉండాలని ఇరువురు ఒప్పుకున్నారు.

అందుకే స్వాతంత్ర్యానంతర తొలినాళ్లలో రిజర్వేషన్ కేవలం SCమరియు STలకు మాత్రమే ఇవ్వబడింది. అయితే ఈ రిజర్వేషన్లను నెహ్రూ తీవ్రంగా వ్యతిరేకించారు. కులపరమైన, మతపరమైన రిజర్వేషన్లకు తాను తీవ్ర వ్యతిరేకినని, ఈ రిజర్వేషన్ల ద్వారా పరిపాలనలో నాణ్యత లోపిస్తుందని. అసమర్థులు అధికారంలోకి వచ్చే ప్రమాదం ఏర్పడుతుందని తీవ్రంగా విభేదించారు. నెహ్రూ యొక్క వాఖ్యలకు అంబేద్కర్ తీవ్ర మనస్తాపానికి లోనైనట్టు చరిత్ర చెబుతోంది. కానీ అదే కాంగ్రెస్ పార్టీ ఈరోజు రిజర్వేషన్లు రద్దవుతాయని రాజ్యాంగం రద్దవుతుందని పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేస్తోంది.

1991లో మండల కమిషన్ సిఫారసులతో BC లకు రిజర్వేషన్లను వర్తింప చేయడం జరిగింది. బీసీల జనాభా 52 శాతం ఉండగా వారి రిజర్వేషన్ 27% ఉంది. అంబేద్కర్ ఆలోచనలో కానీ,గాంధీ అంబేద్కర్ పూనా ఒడంబడిక లో కానీ రాజ్యాంగం లో కానీ, మతపర రిజర్వేషన్లకు తావులేదు. కానీ కాంగ్రెస్ ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం ద్వారా వివాదాలకు తెరలేపింది. కాంగ్రెస్ తో పాటు BRS కూడా 15%జనాభా కూడా మించని ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చింది , బీసీల కోటాను తగ్గించే కుట్ర చేసింది. దొడ్డి దారిన ముస్లింలకు 4% రిజర్వేషన్ ఇచ్చింది.రాజేంద్రసింగ్ సచార్ కమేటి ద్వారా ముస్లింలకు 12% రిజర్వేషన్లు ఇవ్వలని సంకల్పించింది.




ఉద్యోగాల వరకే పరిమితమైన రిజర్వేషన్లను 1995లో 77వ రాజ్యాంగ సవరణ ద్వారా పదోన్నతులలో కూడా రిజర్వేషన్లు వర్తిస్తాయని ఆర్టికల్ 16 లో(4A) చేర్చి మిగతా వారికి ప్రభుత్వం తీరని అన్యాయం చేసింది.

2000 సంవత్సరంలో 81 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 16 లో (4B)నిబంధనను చొప్పించడం ద్వారా SC/ST ల బ్యాక్లాగ్ పోస్టులను తదుపరి నోటిఫికేషన్ లో భర్తీ చేయవచ్చని నిబంధన ద్వారా 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదననే నిబంధనకు తోట్లుపొడిచింది కాంగ్రెస్ ప్రభుత్వం.

ముఖ్య విషయం ఏమిటంటే, రాజ్యాంగ మొదటి సవరణ కూడా రిజర్వేషన్లకు సంబంధించిందే.

రిజర్వేషన్లకు సంబంధించి గందరగోళ పరిస్థితులను ఈ కింది కేసులు తెలుపుతున్నాయి

1. స్టేట్ ఆఫ్ మద్రాస్ వర్సెస్ చంపకం దొరై రాజన్ 1951
2. ఇంద్రసాహిని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా 1992
3. ఎం నాగరాజు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా 20064. జర్నైల్ సింగ్ వర్సెస్ లక్ష్మీనారాయణ గుప్తా 2018

**రిజర్వేషన్లను వ్యతిరేకించే వారి వాదనలు కింది విధంగా ఉన్నాయి.**

1.వాస్తవానికి రిజర్వేషన్లు కేవలం 10 సంవత్సరాల కాల పరిమితికి మాత్రమే ఉద్దేశించబడ్డాయి.

2.రిజర్వేషన్స్ వల్ల మెరిటోగ్రఫీ అనగా ప్రతిభ దెబ్బతిని అసమర్థులకు ఉద్యోగాల అవకాశాలు ఏర్పడే అవకాశం ఉంది.

3.అంబేద్కర్-గాంధీ పూనా ఒడంబడిక ప్రకారం, రిజర్వేషన్స్ అనేవి కేవలం హిందువులకు సంబంధించిన అంశం మాత్రమే.

4.రాజ్యాంగం ప్రకారం SC నుండి క్రిస్టియన్ లోకి మారిన వారు BC-C అవుతారు.కానీ నిజమైన దళితులకు అన్యాయం జరుగుతూ BC-Cలు నిజమైన SC ల రిజర్వేషన్లు కాజేస్తున్నారని ఆరోపణ ఉంది.అందుకే నకిలీ SC లు మతం మారిన కులం మారదు అనే వాదన చేస్తున్నారు.

5 .కులమత రహిత సమాజం ఏర్పాటు కోసం రాసుకొన్న రాజ్యాంగం.కులాల్ని మతాల్ని రాజ్యాంగ లేదా చట్టబద్ధం చేయటం ఎంతవరకు సమంజసం?

6 .రిజర్వేషన్లు ఆత్మగౌరవాన్ని నాశనం చేస్తాయి. ఉత్తమం/ నాణ్యత అనేవి లేకుండా చేస్తాయి. అందుకే దేశంలో మేధోసంపత్తి ఇతర దేశాలకు వలస పోతోంది.

7.రిజర్వేషన్లు సంకుచిత రాజకీయ నాయకులకు ఒక అస్త్రంగా మారాయి.

8. అగ్రవర్ణాల ఆత్మాభిమానం మరియు ప్రతిభ భూస్థాపితం చేయబడుతోంది.

9 సామ్యవాద లౌకిక విధానాలకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పే పార్టీలు, సమసమాజ స్థాపన పక్కన పెట్టి, దేశంలో కుల గణన పేరుతో మతపర రిజర్వేషన్లను పెంచి,జాతి సమగ్రతను విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నాయి.

10. ఎమర్జెన్సీ విధించి పౌర హక్కులను కాలరాచి 42వ, రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ మౌలిక స్వరూపం మార్చిన పార్టీలే ఈరోజు రాజ్యాంగ రక్షణ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది.

11.రాజ్యాంగానికి కాలం చెల్లిందని దాని స్థానంలో కొత్త రాజ్యాంగం తీసుకురావాల్సిన అవసరం ఉందని కేసీఆర్ చెప్పిన దాంట్లో సత్యం ఉంది.

ప్రజల జీవన ప్రమాణం పెరగడానికి, సమసమాజ స్థాపనకు, దేశాన్ని అగ్రగామిగా నిలబడటానికి .. ఉచితలకు సెలవు ఇచ్చి... ప్రతిభకు పట్టం, కట్టి.. వివిధ దేశాలనుండి అరువు తెచ్చుకొన్న,1935 భారత ప్రభుత్వ చట్టపు బానిస లక్షణాలు గల రాజ్యంగం స్థానంలో, అవసరాలకు అనుగుణంగా కొత్త రాజ్యాంగం రాసుకోవడంలో తప్పులేదు.

**జై భారత్**



వ్యాసకర్త
రుద్రోజు శ్రీనివాస్
సామాజిక కార్యకర్త, కరినగర్
+91 94407 63351

## గడపగడపకూ బీజేపీ ప్రచారం

**తెలంగాణ ప్రభ, (కోటగిరి) :** పోతంగల్ మండలం లోని చేత నగర్ గ్రామంలో రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి మక్కయ్య యువమోర్చా అసెంబ్లీ కన్వీనర్ రాజా గౌడ్ ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ బిజెపి పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో చేపట్టబోయే పథకాలపై ఓటర్లకు వివరించారు. వారు మాట్లాడుతూ..దేశం కోసం మోడీ.. మోడీ కోసం మనం అనే నినాదంతో గ్రామం లోని ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీబీ పటేల్ కు భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు కోరారు. ఈ ప్రచారంలో పాల్గొన్నవారు శక్తి కేంద్ర ఇంచార్జ్ సందీప్ బూత్ అధ్యక్షులు సునీల్ గంగుబాయి శివ తదితరులు పాల్గొన్నారు.



## గులాబీ జెండా ఎగరడం ఖాయం

### ఎంపీపీ పడిగల మానస రాజు

**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగరవేయడం ఖాయమని ఎంపీపీ పడిగల మానస రాజు అన్నారు. మంగళవారం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ కు మద్దతుగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఇంటి ఇంటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎంపీపీ పడిగల మానస, బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మానస మాట్లాడుతూ.. కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గం లో బోయిన్పల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచులు అంకారపు అనిత రవీందర్, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి



రామా గౌడ్ ఏఎంసీ మాజీ డైరెక్టర్ సద్దా రోజా, వెంగళ రమేష్, నందగిరి భాస్కర్, తౌట్ శివ, మామిడాల విజయ్, తక్కల నరేష్, తోకల మహేష్, బాలకృష్ణ, ఉమా శంకర్, యాదగిరి, రాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌కి మద్దతుగా..

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** బీజేపీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్‌కి మద్దతుగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం నుంచి గొల్లపల్లి బొప్పాపూర్ ఎల్లారెడ్డిపేట తదితర గ్రామాల గుండా బైకు ర్యాలీ నిర్వహించారు. దేశ ఆర్థిక అభివృద్ధి సుపరిపాలన దేశ భద్రత నరేంద్ర మోడీ వల్ల సాధ్యమవుతుందన్నారు. కేంద్రంలో మోదీ, కరీంనగర్ లో బండి సంజయ్‌ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాజిరెడ్డి, మద్దుల బుగ్గారెడ్డి, లక్ష్మారెడ్డి, సాయిలు, నంది నరేష్, కృష్ణహరి, స్వామి, వంగల రాజు, దాసరి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

